విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 24, ఆగస్టు 2025

ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని డిఆర్ఓ డి.రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్లో ఓటర్ల జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలుంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలపాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామన్నారు. నంద్యాల నియోజకవర్గం పాండురం గాపురం గ్రామానికి ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీ ప్రతినిధులు డిఆర్ఓను కోరారు. సమావేశంలో టిడిపి పార్టీ ప్రతినిధి ప్రసాద్ రెడ్డి,శివరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా,సిపిఐ ప్రతినిధి పి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల జిల్లాతో కామ్రేడ్ సురవరం అనుబంధం మరవలేనిది

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నిస్వార్థపరుడు జీవితకాలం పేద, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాటం నిర్వహించి కార్మిక, కర్షకుల, రైతాంగ హక్కుల కోసం ఎర్రజెండ అజెండాగా ఎన్నుకుని ఎర్రజెండాతో మరణం పొందిన సిపిఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్గొండ మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్‌లు కొనియాడారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏఐఎస్ఎఫ్ ఉద్యమంతో నాంది పలుకుతూ సిపిఐ ప్రజాసంఘాలను బలోపేతం చేసేందుకు ఎనలేని కృషి చేసిన నాయకుడని, 1994లో డోను నియోజక వర్గంలో కరుడుగట్టిన ముఠా కక్షలకు బలవుతున్న ప్రజానీకానికి నేనున్నానంటూ అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డికి పోటీగా డోన్ ఎమ్మెల్యేగా పోటీ చేసి 30,000 ఓట్లు సాధించుకున్న ప్రజా నాయకుడని వారు పేర్కొన్నారు. తన విద్యాభ్యాసం కర్నూల్ నగరంలో ప్రారంభించి స్ఫూర్తితో తన ఇద్దరి కుమారులను నంద్యాల పట్టణంలోని పుల్లోజీరావు స్కూల్ నందు విద్యాబాసం కోసం స్కూల్లో చేర్పించిన అనుబంధం మరువలేనిదని కొనియాడారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల తీవ్ర దుఃఖంతో సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సురవరం మృతి బాధాకరం

విశాలాంధ్ర - డోన్ : సీపీఐ అగ్ర నాయకులు, ఎర్రజెండా ముద్దు బిడ్డ, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్గొండ మాజీ పార్లమెంట్ సభ్యులు, ఉత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి బాధాకరమని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి లక్ష్మి నారాయణ అన్నారు. కామ్రేడ్ సురవం ఎర్రజెండా నీడలో ఒదిగిపోయినందున శనివారం స్థానిక నక్కి రామన్న భవనం (సీపీఐ) లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్‌కు చెందిన ఆయన 1998, 2004లో నల్గొండ నుంచి ఎంపీగా గెలిచారన్నారు.1994 లో డోన్ నియోజక వర్గంలో సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్తిగా అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి పై పోటీచేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మాజీ మండల కార్యదర్శి పులి శేఖర్,నంద్యాల జిల్లా చేతి వృత్తిదారుల సంఘం కార్యదర్శి రామ్మోహన్,కలచట్ల చంద్రశేఖర్,నజీర్,మాబు, కోన రామకృష్ణ, మంగలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా పోటీ...

సురవం సుధాకర్ రెడ్డికి డోన్‌కు అనుబంధం ఉంది. డోన్‌లో పార్టీ ఆవిర్భావం నుంచి ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. కామ్రేడ్ సురవం సుధాకర్ రెడ్డి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఉన్నపుడు డోన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ లో దిగారు. అప్పటి సీఎం కోట్ల విజయ భాస్కర్ రెడ్డిపై పోటీ చేశారు. సీఎంపై పోటీకి టీడీపీ తరుపున ఎవ్వరు ముందుకు రాక పోవడంతో.... సీపీఐ రాష్ట్ర పార్టీ డోన్ నుంచి పోటీ చేయాలని నిర్ణయం తీసుకుంది. దీంతో సురవం భారీలో దిగారు. డోన్ నియోజకవర్గంలో అప్పుడు కృష్ణగిరి, దేవన కొండ మండలాలు ఉండడంతో సిట్టింగ్ సీఎం అధికార దర్పంతో రిగ్గింగ్ చేసుకున్నారు. కొన్ని చోట్ల సీపీఐ పార్టీ తరపున ఏజెంట్లపై దాడులు చేసి మరి రిగ్గింగ్ చేసినప్పటికి 30వేల ఓట్లు సాధించారు.

చెంచుల అభివృద్ధికి కృషి చేద్దాం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు గ్రామం ఐదో సచివాలయం పరిధిలో ఉన్నటువంటి చెంచు కాలనీ వాసులకు శనివారం సమావేశం నిర్వహించి ప్రభుత్వం అమలు పరిచే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ పిఓ శివప్రసాద్, తహసిల్దార్ శ్రీనివాస గౌడ్, ఎంపీడీవో మధుసూదన రెడ్డి, ఎంఈఓ బ్రహ్మం నాయక్ తెలిపారు. చెంచుల సమస్య లను తక్షణమే పరిష్కారం చేయాలని, కొందరికి ఆధార్ కార్డులు లేనందున, వెంటనే మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన వారికీ రేషన్ కార్డు లు, ఇళ్ళు మంజూరు చేయాలని, రోడ్డు నిర్మించాలని, విద్యుత్ త్రిలైన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. 45 సంవత్సరాల మహిళలను గుర్తించి, వారికీ అందే సంక్షేమ పథకం కొరకు ప్రతి పాదనలు తయారు చేస్తామన్నారు. చెంచుల జీవనోపాధి కొరకు అగర్ బత్తిల, బిస్కెట్ తయారీ, భోజన వసతితో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను నెలకొల్పుతామన్నారు.చెంచులు అభివృద్ధి చెందాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంపిడిఓ మురారి, విద్యుత్ ఏ.ఇ రవీంద్ర నాయక్, పిఆర్ ఏ. ఇ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యుఎస్ ఏ.ఇ సర్పంచ్ జయపాల్, పంచాయతీ ఇ.ఓ నరేంద్ర మండలంలోని మండల లెవెల్ అధికారులు పాల్గొనడం జరిగింది.

వడ్ల రామాపురంలో స్వచ్ఛంద - స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : మండల పరిధిలోని వడ్ల రామాపురం గ్రామంలో ఎంపీడీవో ఉమర్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ నాయకులు ప్రజలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని గ్రామం నందు ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో ఉమర్ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర అనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం మన ఇల్లే కాదు మన వాడలు కూడా శుభ్రంగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరితో ఆయన ప్రతిజ్ఞ చేయించారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలు భూములను ఆక్రమించిన కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయా గ్రామాల పరిధిలోని ప్రభుత్వ స్థలాల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవల పెద్ద వెంతుర్ల గ్రామంలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతమవుతున్నాయన్న గ్రామస్తుల ఫిర్యాదుతో తగిన చర్యలు తీసుకున్నామన్నారు. మండల పరిధిలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలను భూములను అన్యక్రాంతమైతే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రేషన్ స్మార్ట్ కార్డులను సెప్టెంబర్ 15వ తేదీ నుండి లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు.

వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : వర్షాలు పడుతున్నందున ప్రజలు వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య తెలిపారు. పట్టణంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలం వలన వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాల యందు మురికి నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలు నివారణకై దోమతెరలను తప్పనిసరిగా వినియోగించాలన్నారు. పరిసరాలలో మురికి నీరు నిల్వ ఉంటే వేస్ట్ ఆయిల్ చల్లుకోవాలన్నారు. ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, తాసిల్దార్ విజయ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో తాహెర్ హుస్సేన్, ఏఈ కొండారెడ్డి, ఈవో తారకేశ్వరి,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి



విశాలాంధ్ర - పాణ్యం : మండల పరిధిలోని నెరవాడ సమీపంలో గల శాంతిరాం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (ఆటోనమస్)లో సమవర్తన పట్టభద్రుల ప్రధానోత్సవ సభ శనివారం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆర్జీఎమ్, శాంతిరాం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ డీన్.అశోక్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రొఫెసర్ అశ్విని ఎస్.దేశ్‌పాండే మాట్లాడుతూ ఫార్మా రంగంలో ఆర్టిఫిసియల్ ఇంటెలి జెన్స్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని కోరారు. డా.రమేష్ గాజులా మాట్లాడుతూ మీకు సమాజంలో అసలైన సవాళ్లు ఎదురవు తాయి కాబట్టి వాటినన్నిటినీ ఎదుర్కొని ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శాంతిరాం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డా.సి.మధుసూదన చెట్టి సారథ్యంలో నిర్వహించారు. బి.ఫార్మసీ, ఫార్మ్.డి, ఎం.ఫార్మసీ పట్టభద్రుల విద్యార్థులకు పట్టభద్రుల సర్టిఫికెట్లుచమెడల్స్‌ను ముఖ్య అతిథులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పలు పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బి.ఫార్మసీ విద్యార్థిని షేక్ ఆర్షియా కౌసైన్‌కు రూ.50 వేల నగదు బహుమతి పురస్కారాన్ని శాంతిరాం గ్రూపు ఆఫ్ సంస్థల తరుపున అందజేశారు.

ప్రమాదంగా మారిన ప్రభుత్వ కార్యాలయాలు

బిక్కు బిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది



విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : నంద్యాల జిల్లా కేంద్రమైన నంద్యాల పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు శిథిల వ్యవస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. దీంతో కార్యాలయల్లో పనిచేసే సిబ్బంది బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నారు. శనివారం విశాలాంధ్ర విలేఖరి ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించారు. కాగా కలెక్టర్ కార్యాలయానికి అతి సమీపంలో ఉన్న అగ్రికల్చర్ ఏడిఏ కార్యాలయం,మండల విద్యాధికారి కార్యాలయం, ఎండిఓ కార్యాలయం శిథిల వ్యవస్థకు చేరినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల ఏడిఏ కార్యాలయంలోకి పాములు సంచరిస్తూ ఉన్నాయి. అందువల్ల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని విధులు కొనసాగిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో అధికారులు కార్యాలయానికి వచ్చి పాములు ఉండడం వల్ల భయభ్రాంతులకు గురై దిక్కుతోచగా రెండు మూడు గంటల వరకు కార్యాలయ ఆవరణంలో వేచి ఉంటున్నారు. వర్షాలు కురుస్తున్న సందర్భంలో కార్యాలయంలోకి వర్షపు నీరు, పాములు సంచరిస్తుంటాయని మరియు పైన పెచ్చులు ఊడి పడుతూ ఉంటాయని అందువల్ల భయంతో విధులు నిర్వహిస్తున్నామని విశాలాంధ్రకు తెలియజేశారు. కాగా ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై పలుమార్లు వివిధ పత్రికల్లో ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు కానీ లేదా నూతన ప్రభుత్వ భవనాలను నిర్మించాలని కోరుచున్నారు.

ప్రజలందరూ భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ద్వారా స్వర్ణాంధ్ర సాధనకు ప్రజలందరూ భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. జిల్లాస్థాయి నుంచి మండల, గ్రామ స్థాయి వరకు నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన కలుగుతుందన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో విస్తృతంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించి పిచ్చిమొక్కలు, చెత్త వ్యర్థాలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తొలగించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర

కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి బాధాకరం : బీసీ

విశాలాంధ్ర - బనగానపల్లె : అణగారిన వర్గాల కోసం, కార్మిక, కర్షకుల కోసం పోరుబాట సాగించిన భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ ప్రధాన జాతీయ కార్యదర్శి, కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సామాన్య కుటుంబంలో జన్మించి, దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన సురవరం సుధాకర్ రెడ్డి సుదీర్ఘ ప్రజా ప్రస్థానం మనందరికీ మార్గదర్శకం అని ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - రుద్రవరం : పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఆయా శాఖల అధికారులతో, ప్రజా ప్రతినిధులతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి అధికారులతో కలిసి పరిసరాల పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే రోగాల బారిన పడకుండా ఉండవచ్చునారు. కార్యదర్శి రామకృష్ణ, ఆయా శాఖలకు చెందిన అధికారులు, సీనియర్ నాయకుడు గురుమూర్తి, పలువురు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ, ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో స్థానిక కె.వి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో శనివారం జాబ్ మేళా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ భూమా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నైపుణ అభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్ రెడ్డిలు జాబ్ మేళాలో పాల్గొని నిరుద్యోగ అభ్యర్థులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. పది ప్రైవేట్ కంపెనీలకు చెందిన ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. 304 మంది అభ్యర్థులు హాజరు కాగా 134 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. యంగ్ మైండ్స్ టెక్నాలజీ సొల్యూషన్, టాటా ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్, ఎం.వి.ఆర్ ప్లేస్మెంట్స్, బ్లూ ఓసియన్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యూచర్ ప్రాపర్టీ, అపోలో ఫార్మసీ, పేటీఎం, దొడ్ల డైరీ, టాటా క్యాపిటల్, స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్ ప్రైవేట్ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదింట మెరిసిన విద్యా కుసుమం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో పేదింటి విద్యా కుసుమం పెరు మాళ్ళ శివ ప్రతిభ కనబరిచారు. సెకండ్ గ్రేడ్ టీచర్ విభాగంలో 86.39 మార్కులు సాధించి జిల్లాలో ఓపెన్ క్యాటగిరి లో 157 ర్యాంకు సాధించారు. పట్టణానికి చెందిన పెరుమాళ్ళ ఎల్లయ్య, మరియమ్మల రెండో కుమారుడైన శివ స్థానికంగా డిగ్రీ వరకు చదువుకున్నారు. అనంతరం టిటిసి పూర్తి చేశారు. తల్లిదండ్రులు కూలీ పని చేస్తూ జీవనం సాగించేవారు... కూలీ పని చేస్తూనే పిల్లలను చదివించుకున్నారు పెద్ద కుమారుడు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. చిన్న కుమారుడైన శివ కూడా చదువులో రాణించేవాడు కూలి పనికి వెళ్తూ పిల్లలను కష్టపడి చదివించారు. శివ కూడా కూలీ పనికి వెళ్తూ కుటుంబానికి ఆసరాగా ఉండేవాడు డీఎస్సీ ఫలితాల్లో మంచి మార్కులు సాధించి టీచర్‌గా ఎన్నికయ్యారు. ఎప్పటికైనా ఉపాధ్యాయునిగా ఉద్యోగం సాధించాలన్న తన చిరకాల కోరికను నెరవేర్చుకున్న శివను స్థానికులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్: మండలంలోని యనకండ్ల గ్రామంలో స్వమిత్వ సర్వే కార్యక్రమాన్ని ఎంపీడీవో రాధికా రెడ్డి శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్వే కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అందరు అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ నెల 31వ తేదీ లోపల సర్వే పూర్తి చేయాలనీ స్వమిత్వ సర్వే వల్ల ఎలాంటి సమస్యలు ఉండవని ఎవరి ఆస్తి వారికే చెందుతుందని, ఈ సర్వే వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలియజేశారు. సర్వ పూర్తి చేసిన తర్వాత ప్రాపర్టీ సర్టిఫికెట్ ఇవ్వనున్నారు అని ఎంపీడీవో రాధికా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధికా రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో బాలాంజనేయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోండి

విశాలాంధ్ర - మిడుతూరు: వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరిగేలా అందరు సహక రించాలని ఎస్ ఐ ఓబులేసు సూచించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినాయక చవితి వేడుకలను నిర్వహించే ఉత్సవ కమిటీ సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా నిబంధనలకు వ్యతిరే కంగా వ్యవహరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసేవారు ముందుగా ఆయాపరిధి పోలీసస్టేషన్ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు సుబ్బయ్య, హరి ప్రసాద్, పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ భారత్

విశాలాంధ్ర - పాములపాడు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమం పాములపాడు ఆదర్శ పాఠశాల కళాశాలలో శనివారం ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర,ఉపాధ్యాయులు విద్యార్థులతో కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాల ఆవరణలో శుభ్రం చేసి విద్యార్థులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ప్రతి ఒక్కరూ నెలలో చివరి శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు, ప్రజలు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎం. సులోచన, ఎనర్జీ ఎస్ ఎపిఓ అలివేలు మంగమ్మ, మెడికల్ ఆఫీసర్ మల్లికార్జున గౌడ్,ఎనర్జీఎస్ టెక్నికల్ అసిస్టెంట్స్,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

మృతిపై పలు అనుమానాలు ఉన్నాయంటున్న తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాలు

విశాలాంధ్ర - పాణ్యం : మండలంలోని నెరవాడ మెట్ట సమీపంలో గల ఆర్జియం ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్ గదిలో భాను ప్రకాష్ అనే విద్యార్థి ఫ్యాన్‌కు ఉరి వేసుకున్న సంఘటన సంచలనంగా మారింది. కొడుకు మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. వివరాలలోకి వెళితే కడప జిల్లా పులివెందుల లింగాల మండలం తాటిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన రాంభూపాల్ సరస్వతిలకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు భాను ప్రకాష్ ఆర్జియం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఈసీఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఎప్పటిలాగానే హాస్టల్లో తోటి స్నేహితులు హాస్టల్ నుండి క్లాసులకు వెళ్లడం జరిగింది. హాస్టల్ గదిలో టవలోతో ఫ్యానుకు ఉరి వేసుకుని విగత జీవిగా పడిన భాను ప్రకాష్‌ను గమనించిన స్నేహితులు కళాశాల సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటాహుటిన దగ్గర్లోనే శాంతిరాం హాస్పిటల్‌కి భాను ప్రకాష్‌ను చేర్చడంతో వైద్యులు మృతి చెందారని తెలిపారు. భాను ప్రకాష్‌కు ఆరోగ్యం బాగాలేదని హాస్పిటల్‌లో చేర్పించామని కళాశాల సిబ్బంది తెలపడంతో తల్లిదండ్రులు కాలేజీ వద్దకు చేరుకున్నారు. విద్యార్థి ఆత్మహత్య సంఘటనపై నంద్యాల ఏఎస్పీ జావలి, పాణ్యం సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, హాస్టల్ గదిని పరిశీలించి గదిలో తోటి స్నేహితులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కానీ విద్యార్థి మృతికి అసలు కారణాలు అంతుపట్టని ప్రశ్నగా మారిందని తల్లిదండ్రులు, బంధువులు చర్చించుకుంటున్నారు.నా కొడుకు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని,కళాశాల హాస్టల్‌లో ఏమైందో అర్థం కాని ప్రశ్నగా మారిందని విద్యార్థి తల్లిదండ్రులు రాంభూపాల్, సరస్వతి ఆరోపిస్తున్నారు. నా కుమారుడు మృతికి కళాశాల యాజమాన్యం పూర్తి బాధ్యత వహించి మృతికి కారణాలు తెలపాలని, తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాల నాయకులు రవీంద్ర డిమాండ్ చేస్తున్నారు.

గొప్ప మనసు చాటుకున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - ప్యాపిలి : రాచర్ల ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో వర్షం నీరు నిలువ ఉండటంతో గ్రామస్థులంతా కలసి శ్రమదానం చేశారు. గత కొద్దిరోజులుగా వానలు కురుస్తూ పాఠశాల ప్రాంగణం అంతా కూడా వాన నీటితో నిండిపోయింది. వర్షం తగ్గాక కూడా 3 రోజుల పాటు నీళ్లు అలాగే పాఠశాల ప్రాంగణంలో ఉండటాన్ని, పిల్లలు పాఠశాలకు అవస్థలు పడుతూ వెళ్లడాన్ని గమనించిన గ్రామస్తులు తక్షణమే గ్రామంలోని ట్రాక్టర్ ఓనర్లతో మాట్లాడి ఈరోజు ఉదయం నుండి దాదాపు 40ట్రాక్టర్ల మట్టిని అనగా 50వేలు ఖర్చు చేసి పాఠశాల ఆవరణలో వేసి చదును చేయించారు. గ్రామస్తులు పాఠశాలపై ఇంతటి మమకారం చూపడం చాలా గొప్ప విషయం అని, మొన్న ఆగస్టు 15 వ తేదీన పాఠశాల పూర్వ విద్యార్థులు మైక్ ,పిల్లలకు విలువైన బహుమతులు దాదాపు 25వేలు ఇవ్వడం.. అత్యంత దారుణంగా ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో ప్రత్యేక చొరవ చూపడం చాలా గొప్ప విషయం. రేచర్ల పాఠశాలకు గ్రామస్తుల ఇలా సహకరిస్తూ పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం చాలా చాలా ఆనందంగా ఉందని, మీరూ ఇలాగే ఎప్పుడూ పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రధానోపాధ్యాయులు గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమం కొరకు కృషి చేసిన గ్రామ నాయకులు దివాకర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, గ్రామ ట్రాక్టర్ యజమానులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. నెలలో మూడో శనివారం సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి బేతంచెర్ల సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి విద్యార్థులు అధికారు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో రాధిక మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెలలో మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా ఒక అంశాన్ని ప్రజలకు తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, డిప్యూటీ ఎంపీడివో బాలాంజనేయులు, పట్టణ ఈవో బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, మండల విద్యాధికారి స్వరూప, అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని విద్యార్థికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండల కేంద్రంలోని తరిగొప్పుల గ్రామానికి చెందిన జయవర్ధన్ మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. శనివారం పాఠశాలకు వెళ్లి సాయంత్రం పాఠశాల వదిలిన తర్వాత తరిగొప్పుల గ్రామానికి బస్సు వెళ్లడానికి నడుచుకుంటూ క్వార్టర్స్‌లోని బస్టాండుకు వస్తుండగా కర్నూల్ గుంటూరు రహదారిపై ట్రాక్టర్ ఢీ కొనడంతో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. స్థానికులు కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వారు నందికొట్కూరు చేరుకొని అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 24, ఆగస్టు 2025

ఆరోగ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర– గూడూరు: ఆరోగ్యమైన, సంపన్నమైన ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కె.నాగలాపురంలో జిల్లా కలెక్టర్ పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు శుభ్రత, వ్యక్తిగత శుభ్రతతోనే ప్రజా ఆరోగ్యం సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం పూర్తయిన గృహ నిర్మాణ ఇళ్లను సందర్శించి బిల్లుల చెల్లింపు విషయమై లబ్ధిదారులు అడిగి తెలుసు కున్నారు. స్థానిక పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేయించి కలెక్టర్ వారిని అభినం దించారు. పౌష్టికాహారం నాణ్యతపై కలెక్టర్ ఆగ్రహం: అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికార నాణ్యతపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకి అందించే పాలలో వాసన రావడం, గుడ్డులో నాణ్యత లోపించడంతో వాటిని వెనక్కి పంపించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్‌లకు ఆదేశించారు. పిల్లల పోషకాల విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి, హౌసింగ్ పీడీ చిరంజీవి, ఆర్డిఓ సందీప్ కుమార్, సీఈవో నారప్ప రెడ్డి, సర్పంచ్ నయోమి, తహసీల్దార్ వెంకటేష్ నాయక్, ఎంపీడీవో మధులత, టీడీపీ మండల కన్వీనర్ జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజల కోసం నిరంతరం శ్రమించిన యోధుడు ప్రకాశం పంతులు

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : దేశ ప్రజల కోసం నిరంతరం శ్రమించిన యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా అన్నారు. దివంగత ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులైన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకుని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్‌లు కలిసి శనివారం జిల్లా పోలీసు కార్యాల యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడారు. ప్రకాశం పంతులు నిరు పేద కుటుంబంలో జన్మించి ఎన్నో సవాళ్లను అధిగ మించి ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడని కొనియాడారు. ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం పంతులు ఒకరన్నారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారన్నారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో ఆంధ్రకేసరిగా చిరస్థాయిగా నిలి చారన్నారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఎఆర్ డిఎస్పీ భాస్కర్ రావు, ఆర్ఐలు జావేద్, నారాయణ, సోమశేఖర్ నాయక్, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర – ఆదోని రూరల్: మొక్కలు నాటి పర్యావర ణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. మండలంలోని మండిగిరి మేజర్ గ్రామ పంచాయతీలో డీఎల్పీవో తిమ్మక్క ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహనా కల్పించేందుకు ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుడిసె ఆదికృష్ణమ్మ హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. భూమిపై ఉండే ప్రతి జీవరాశికి అవసరమయ్యే ప్రతిఫలాలు చెట్ల వలనే వస్తాయని తెలిపారు. నేటి మొక్కలు రేపటి వృక్షాలుగా మారి ప్రధానంగా మనుషులకు అన్ని విధాలుగా అవసరాలు తీర్చేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,మాజీ ఎంపీపీ మురళి, శ్రీనివాస్ చౌదరి, అనిమిరెడ్డి, బాబు రావు, నాగన్న, జనసేన పార్టీ నాయకులు ప్రకాష్, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

మెగా డీఎస్సీలో సత్తా చాటిన యువకుడు

విశాలాంధ్ర–గోనెగండ్ల: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాత్రి విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలు వెలువడగా మెగా డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ లెక్కల పరీక్షల్లో గోనెగండ్ల గ్రామానికి చెందిన ముస్తాఫ్ మైహబుబ్ ఉత్తీర్ణత సాధించాడు. ఇతను ప్రతి రోజు కరెంట్ పోల్ పనికి వెళ్లి జీవనం సాగించేవాడు. కుటుంబ పోషణ కూలీ పని చేసుకుంటూ, ఓ పక్కా చదువుకుంటూ 82 మార్కులు, 461ర్యాంక్‌తో సాధించి స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించాడు. దీంతో గ్రామస్తులు, అభినందనలు తెలిపారు. ఎలాంటి కోచింగ్ లేకుండానే ఉద్యోగం సాధించడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : వినాయక చవితి వేడుకల పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం తెలిపారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు విగ్రహ మండపాల ఏర్పాటు, ఊరేగింపుల నిర్వహణ కొరకు తప్పనిసరిగా అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానం అనుసరించాలన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహకులు ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానం ద్వారాక్లిక్ చేసి పోలీసుల నుండి అనుమతులు పొందాలన్నారు. ఈ విధానంతో గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జనంకు అనుమతులు సులభంగా పొందవ చ్చన్నారు. విగ్రహాల వద్ద విధిగా ఒకరిని కాపాలగా ఉంచడంతో పాటు తాత్కాలిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలు, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టంలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదన్నారు. వినాయక మండపాల ఏర్పాటు కొరకు ఎవరికి ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదన్నారు.

అధిక ధరలకు అమ్మితే లైసెన్సు రద్దు చేస్తాం

విశాలాంధ్ర – హొళగుంద: మండలంలోని ప్రైవేట్ ఎరువుల దుకాణా యజమానులు, మన గ్రోమోర్ సంస్థ రైతులకు అధిక ధరలకు యూరియా అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తామని తహసీల్దార్ డి.నిజాముద్దీన్ హెచ్చరించారు. ఈరలింగేశ్వర ఫర్టిలైజర్ దుకాణం, ప్రసన్నాంజనేయ స్వామి ఎరువులు దుకాణాన్ని మంగళవారం తహ సీల్దార్ డి.నిజాముద్దీన్, మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్‌దళ్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రస న్నాం జనేయ స్వామి గోదాము, ఈర లింగేశ్వర ఎరువుల గోదాంను తనిఖీ చేసి స్టాక్ ను పరిశీలించారు. రైతు షరీఫ్‌కు ఎమ్మార్పీ ధరకే యూరియాను అందించారు. ఆకస్మిక తనిఖీలో ఏఈఓ విరుపాక్షి, వీఆర్వో ప్రహల్లాద తదితరులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

టీచర్‌ల అవార్డుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర– కర్నూలు సిటీ : అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, అలియన్స్ క్లబ్ ఆఫ్ గ్రేటర్ కర్నూలు, నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కొరకు దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ జనరల్ సెక్రెటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ,ప్రైవేటు వృత్తి విద్యా కళాశాలలు, సాంకేతిక విద్యా, సామాజిక సేవ తదితర రంగాలలో అవార్డులు ప్రధానం చేయబడతాయని, ఆసక్తి కల ఉపాధ్యాయులు కళాశాల అధ్యాపకులు తమ బయోడేటా, సేవా కార్యక్రమాల వివరాలు, ఫోటోలు, ప్రెస్ కటింగ్స్‌తో ఈనెల 29వ తేదీలోగా వెంకటరమణ కాలనీ నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. వాట్సాప్ నెంబర్ 9396861308కు పీడీఎఫ్ ఫార్మాట్ ద్వారా దరఖాస్తులను అందజేయవచ్చున్నారు.

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర–గూడూరు: వినాయక చవితి వేడుకలను పురస్కరించు కొని వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు పోలీసు అనుమతి తప్పక పొందాలని తహసిల్దారు వెంకటేష్ నాయక్, సీఐ తబ్రేజ్ తెలిపారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో కోడు మూరు సీఐ, గూడూరు ఎస్సై టి.చిరంజీవి, సి.బెలగల్ ఎస్సై పరమేష్ నాయక్, వినాయక చవితి ఉత్సవ కమిటీ ప్రతినిధులతో తహసీల్దార్ వెంకటేష్ నాయక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వినాయక చవితి మండపాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ ప్రతిని ధులు జింకల కుమారు, రేమట సురేష్, నాగరాజు పాల్గొన్నారు.

జీఎన్‌ఎం పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన సుపరిండెండెంట్

విశాలాంధ్ర – కర్నూలు వైద్యశాల: కర్నూలు వైద్య కళాశాలలో జరుగుతున్న జీఎన్‌ఎం సప్లిమెంటరీ పరీక్షలు రాస్తున్న నర్సింగ్ విద్యార్థినులు పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాలను కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం అక్కడ పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అభ్యర్థుల హాజరు వివరాలు, పరీక్ష నిర్వహణ తీరు, చేపట్టిన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచలు, పర్సులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. పరీక్షలకు చీఫ్ ఎగ్జామినర్‌గా ఆసుపత్రి ఇంచార్జీ సీఎస్ ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ, ఎగ్జామినర్లుగా డిప్యూటీ సీఎస్ఆర్ ఎంఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ శివబాల మరియు ముగ్గురు మెడికల్ ఆఫీసర్లు, 14 మంది హెడ్నర్సులు, స్టాఫ్ నర్సులు పరీక్షలను పర్యవేక్షి స్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి ఇంచార్జ్ సిఎస్ఆర్ఎంఓ డా.వెంకట రమణ, జీఎన్ఎమ్ ప్రిన్సిపల్, వినోదిని తదితరులు పాల్గొన్నారు.

డీజేలకు అనుమతులు లేవు

విశాలాంధ్ర– వెల్దుర్తి: డీజేలకు అనుమతులు లేవని ఎస్సై అశోక్ తెలి పారు. గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసిన వారు తప్పనిసరిగా పోలీసులు అనుమతి తీసుకోవాలన్నారు. శనివారం మండల పరిధిలో పుల్లగుమ్మి, వెల్దుర్తి, గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి కార్యక్రమాల పూర్తి వివరాలతో పోలీస్ స్టేషన్‌కు సమర్పించాలని తెలిపారు.వినాయక మండప సభ్యులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ట్రైనింగ్ ఎస్సై విద్య శ్రీ, ఏఎస్ఐలు శివరామిరెడ్డి, ఫణి రాజు పాల్గొన్నారు.

లింకులు లేకుండా సరఫరా చేయాలి

విశాలాంధ్ర – ఆదోని రూరల్: ప్రైవేట్ ఎరువు దుకాణ యాజమానులు రైతులకు ఎలాంటి లింకు లేకుండా యూరియాను సరఫరా చేయాలని తహసీల్దార్ ఎంఎం రమేష్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని శ్రీ లక్ష్మీ గణేష్ ఎంటర్‌ప్రైజెస్, ఆదిత్య ట్రేడర్స్ పలు ప్రైవేట్ ఇరువు దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తాసిల్దార్ ఎంఎం రమేష్ తెలిపారు. ప్రతి రైతుకు భూ విస్తీర్ణం ఆధారంగా గరిష్టంగా మూడు బస్తాల వరకు మాత్రమే ఇవ్వాలని దుకాణం యజమానులకు సూచించారు. యూరియా అవసరమైన రైతులు తప్పనిసరిగా పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు తీసుకు రావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బీవీజీ సుధాకర్, వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

కాకలు తీరిన కమ్యూనిస్టు నేలరాలిన ఎర్ర సూరీడు CPI కామ్రేడ్ సురవరం

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు: ఆయన కాకలు తీరిన కమ్యూనిస్టు యోధుడు, ఎర్రజెండా ముద్దబిడ్డ, నమ్మిన సిద్ధాం తానికి జీవితాంతం కోసం, రజకార్లకు వ్యతిరేఖంగా, పెత్తదారి విదానాలకు వ్యతిరేఖంగా పోరాటం చేసిన ఎర్ర సూర్యుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్ జిల్లా మానవపాడు మండలం కంచుపోడులో 1942 మార్చి 25న సురవరం వెంక్రటామిరెడ్డి, ఈశ్వ రమ్మ దంపతులకు జన్మించారు. పెద్దనాన్న సురవరం ప్రతాపరెడ్డి, తండ్రి వెంకట్రామిరెడ్డిల తెలంగాణా సాయుధ పోరాటంలో రజాకార్లకు వ్యతిరేఖంగా పోరాటం పాల్గొ న్నారు. పెద్దనాన్న, తండ్రి ఆశయాలకు అనుగుణంగా సురవరం సుధాకర్‌రెడ్డి వామపక్షభావలు పునాధులు వేశాయి. గ్రామంలో రజాకార్ల దాడులు పెచ్చుపెరగడంతో కుటుంబం కర్నూలుకు మార్చ డం మార్చారు. మున్సిపల్ హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేసి, వెంకటేశ్వర యూనివ ర్శిటీ పరిధిలోని కర్నూలు ఉస్మానియా కళాశాలలో ఇంటర్, బీఏ పూర్తిచేసి హైదరా బాదాద్‌లో ఎల్‌ఎల్‌బీ, డిల్లీలో ఎంఎల్ చేశారు. కర్నూలులో చదువుకునే సమయంలోనే 1960లో ఆయన ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శిగా, 1962 –63 కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైనారు. 1962 –64 వకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా, 1964లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా, ఏఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్‌కు జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 1985, 1989 మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం నుండి సీపీఐ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైనారు. 1994లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డిపై కర్నూలు జిల్లా డోన్‌లో పోటీ చేశారు. డోన్ నియోజకవర్గంలో అనాడు ఉన్న పరిస్థితుల్లో సీఎంగా ఉన్న విజయభాస్కర్‌రెడ్డికి గట్టిపోటీ ఇచ్చి సుమారు 35వేల ఓట్లు సాధించడం అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. 1998, 2004 నల్గొండ పార్లమెంట్ నుండి పోటీ చేసి రెండుసార్లు విజయం సాధించారు. పాత్రికేయుడుగా పనిచేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తూ 2019లో ఆరోగ్యం సహకరించపోవడంతో ఆయన బాధ్యతల నుండి తప్పుకున్నారు. సురవరంకు భార్య బీవీ విజయలక్ష్మీతోపాటు కుమారులు నిఖిల్, కపిల్ ఇరువురు సంతానం. సురవరం సుధాకర్‌రెడ్డి నిరాడంబరుడు, నిగర్వి అయిన ఆయన మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు.

విశాలాంధ్ర– ఆదోని రూరల్: భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ ఎంపీ అగ్ర నాయకులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి యావత్ భారత దేశ కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు అన్నారు. శనివారం బుద్దేకల్ సీపీఐ కార్యాలయంలో ప్రజా సంఘాల నాయకులు ఏఐటీ యూసీ జిల్లా సహాయ కార్య దర్శి ఓబీ నాగరాజు, రైతు సంఘం ఆదోని నియోజక వర్గం అధ్యక్షులు మజిరి ఎల్లప్ప, బీకేఎంయు నియో జకవర్గం అధ్యక్షుడు కొత్తూరు గంగన్న, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకన్న, వైటి భీమేష్, ప్రజా నాట్య మండలి శ్రీరాములు, కౌలు రైతు సంగం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు సురవరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో కుమారస్వామి, షేక్షావలి, లక్ష్మీ నారాయణ, శేషప్ప, ఉరుకుంద, ప్రకాష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర–పత్తికొండ: సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతి సీపీఐకి తీరని లోటని జిల్లా సమితి సభ్యులు గురు దాస్, మండల సహాయ కార్య దర్శి పెద్ద ఈరన్నలు అన్నారు. శనివారం స్థానిక చదువుల రామ య్య భవనంలో సుర వరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టి కంటయ్య, రంగన్న, నాయకులు వెంకట రామిరెడ్డి, నరసింహులు, రాజప్ప, పరశురాం, ఉ చ్చన్న తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష ఉద్యమానికి తీరనిలోటు : గిడ్డయ్య

భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు, పూర్వపు జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ నల్లగొండ పార్లమెంటు సభ్యులు, ఉత్తమ పార్లమెం టేరియన్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి, కార్మిక, కర్ష కులు కష్టజీవులకు తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య శనివారం ఓ ప్రకటనలో తెలి పారు. సురవరం మృతికి జిల్లా సమితి తరపున ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలియజేస్తున్నామన్నారు. పేద ప్రజలు కార్మి కులు కష్ట జీవుల కోసం తమ జీవితాన్ని అంకి తం చేసిన గొప్ప నాయకుడని, సురవరం సుధాకర్ రెడ్డి చిన్న నాటి నుండి జిల్లాతో ఎనలేని అనుబంధ ముందన్నారు. ప్రాథమిక విద్యాభ్యాసంతో పాటు ఇంటర్మీడియట్, డిగ్రీ, కర్నూలులో చదువుకు న్నాడని ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శిగా కర్నూ లు పట్టణంలో ఆనాడు పాఠశాలలు కళాశా లలో విద్యార్థులు ఎదు ర్కొన్న సమస్యల పరిష్కారం కోసం పోరా టాలు చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్య దర్శిగా పనిచేశారన్నారు. ఆలూ రు నియో జక వర్గం మొలగ వెళ్ళి భూపోరాటానికి నాయ కత్వం వహించి 1100 ఎకరాల మిగులు భూములను పేదలకు పంపిణీ చేసిన చరిత్ర ఆయనకు దక్కిందన్నారు. జిల్లాలో భూస్వామ్య, పెత్తం దారితనానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటా లకు నాయకత్వం వహించి అండగా నిలిచారని, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన కాలంలో వామపక్ష ఉద్యమానికి ఎనలేని కృషి చేశారని ఆయన మృతి చెందడం పేద ప్రజలకు,కార్మిక, కర్షకులకు తీరని లోటని ఆయన మృతికి సంతాపం సానుభూతిని తెలియ చేస్తున్నామన్నారు. సంతాపం తెలియచేసిన వారిలో సీపీఐ సీనియర్ నాయకులు పూర్వపు జిల్లా కార్యదర్శి పి.భీమలింగప్ప, క్రిష్ణగిరి మండల కార్య దర్శి జె.రవిమోహన్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌర వాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, అధ్యక్ష, కార్యద ర్శులు ఇ.నాగరాజు, శ్రీనివాసులుగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.కొండప్ప, ఐజేయూ నాయకులు కె.నాగరాజు, సలహదా రులు వైవీ క్రిష్టారెడ్డిలు ఓ ప్రకటనలో సంతాపాన్ని తెలిపారు.

ప్లాస్టిక్ రహిత సమాజం అందరి బాధ్యత

విశాలాంధ్ర – ఆస్పరి: ప్లాస్టిక్ రహిత సమాజం మనందరి బాధ్యతని తాసిల్దార్ రామేశ్వర రెడ్డి, ఎంపీడీవో గీతావాణిలు అన్నారు. శనివారం మండల కేంద్రంలో సర్పంచ్ మూలింటి రాధమ్మ ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో కలిసి స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రపై ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. ముందుగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్‌కు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ రామేశ్వర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలుమాలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. బస్టాండ్, ఎస్సీ కాంప్లెక్స్ ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి గ్రామ పంచాయతీ కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేడీసీసీ మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శి విజయరాజు, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం విజయ కుమారి, ఏపీవో రామకృష్ణ, వెలుగు సీసీ తుకారం, వ్యవసాయ, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రలో భాగస్వామ్యాలు కావాలి

విశాలాంధ్ర – నందవరం: స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యాలు కావాలని ఎంపీడీఓ పుల్లయ్య, తహసీల్దార్ కె.శ్రీని వాసులు, ఎంపీడీవో సందీప్‌లు అన్నారు. శనివారం గురజాల గ్రామం లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో వర్షాకాలంలో పరిశుభ్రతపై తీసుకో వలసిన జాగ్రత్తల గురించి ప్రాధాన్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ మీ గృహాలు, మీ వీధులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా గ్రామం అంతా పరిశుభ్రంగా ఉంటుందన్నారు. ఇంటిలోని మురుగు నీరు రోడ్లపైకి వదలకుండా ఇంటి ముందర మీ సొంత స్థలంలో ఇంకుడు గుంతను కట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రాఘవేంద్ర, ఏపీవో శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బాలకృష్ణ, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి రామారావు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి కాలుష్యాన్ని కాపాడండి

విశాలాంధ్ర – క్రిష్ణగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణాంధ్రగా మారాలంటే మొక్కలు నాటి కాలుష్యాన్ని కాపాడాలని ఎంపిడిఓ మోహన్ కుమార్, తహసీల్దార్ రాజేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా మొక్కలు నాటి, స్కూల్ పిల్లలకు చేతులను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ గృహాలు, వీధులు పరిశుభ్రంగా ఉంచు కుంటే గ్రామం అంతా పరిశుభ్రంగా ఉంటుందన్నారు. ఇంటిలోని మురుగు నీరు రోడ్లపైకి వదలకుండా ఇంటి ముందర ఇంకుడు గుంతను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఏపీవో నాగ సులోచన, సర్పంచ్ భర్త దామోదర్ నాయుడు, పంచాయతీ కార్యదర్శి లచ్చప్ప, వీఆర్వో వెంకటేశ్వర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ కార్య నిర్వహణ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర– చిప్పగిరి: ప్రస్తుత రెడ్ క్రాస్ కార్య నిర్వహణ కమిటీ ముగియనున్న నేపథ్యంలో నూతన కమిటీ ఎంపికై రెవెన్యూ అధికారులు హాజరుకావాలని మండల ఇంచార్జీ తహసీల్దార్ ఇజాజ్ అహ్మద్ తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయము నందు పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఉత్తర్వుల మేరకు ప్రస్తుత రెడ్ క్రాస్ కార్యనిర్వహణ కమిటీ కర్నూలు జిల్లా శాఖ వారి కాల పరిమితి వచ్చేనెల 15 ముగియడంతో నూతన కమిటీ ఎన్నుకునేందుకు జిల్లా రెడ్ క్రాస్ ఫ్యాట్రన్లు, వైస్ ఫ్యాట్రన్లు జీవితకాల సభ్యులు మరియు అసోసియేట్ సభ్యుల సాధారణ సమావేశము వచ్చే నెల 13న జిల్లా కేంద్రమైన సునయన ఆడిటోరియం నందు జరుగనున్న దన్నారు. ఈ సమావేశమునకు రెడ్ క్రాస్ సొసైటీ గుర్తింపు కార్డులో తప్పనిసరిగా తమతో రావాలని మండల ఇంచార్జీ తహసీల్దార్ ఇజాజ్ అహ్మద్ తెలిపారు.

పాతూరు శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర – పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామ శివారులో వెలసిన శ్రీ పాతూరు ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవాల చివరి శనివారం ఆలయ పెద్దలు లింగన్న, జెల్లి హనుమన్న, రామాంజనేయులు, కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి ఆలయ అర్చకులు బసవరాజు స్వామి ఆకు పూజ, జలాభిషేకము, పంచామృతా భిషేకం, కుంకుమార్చన, బిల్వార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. చాకలి హనుమంతు, కురువ పెద్ద హనుమంతు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం, రాత్రి భజన కార్యక్రమం నిర్వహించారు.

హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర – ఆస్పరి: యువత, విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని జోనల్ సూపర్ వైజర్ హెచ్.రామాంజి నేయులు అన్నారు. శనివారం ఇంటర్నేషనల్ యూత్ డేని పురస్కరించుకొని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో కైరుప్పల గ్రామంలో హైస్కూల్ ఇంచార్జీ హెచ్ఎం నాగూర్ బాష సహకారంతో విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్, సుఖ వ్యాధులు, డ్రగ్ డి– అడిక్షన్ లపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ సురేష్, సీఆర్పీ పరమేష్, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర – కోడుమూరు: విద్యార్థి దశలోనే యువతీ–యువకులు ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ట్విట్టర్ వంటి తదితర సోషల్ మీడియాల్లోనే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోడుమూరు సిఐ ఎండి తబ్రేజ్ సూచించారు. శనివారం పట్టణంలోని స్థానిక కెవిఆర్ జూనియర్ కళాశాలలో కొత్తగా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కళాశాల కరస్పాండెంట్ గోట్ల శేఖర్ ఆధ్వర్యంలో సీనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్వాగతం వేడుకలకు కోడుమూరు సిఐ ఎండి తబ్రేజ్,ఎస్ఐ డి ఎర్రిస్వామి ఇల్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ విద్యార్థులు ప్రేమలు, ఆకర్షణ వంటి అనవసరమైన వ్యామోహాలు, దురలవాట్ల వలన చాలా ఉన్నతమైన జీవితాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రికెట్ బెట్టింగ్, ఆన్లైన్ బెట్టింగ్ తదితర సోషల్ మీడియా మోసాల పట్ల విద్యార్థులు జాగ్రత్త వహించాలని కోరారు. ఎస్సై ఎర్రిస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా విద్యను అభ్యసించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

స్మార్ట్ సిటీగా కర్నూలును తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : స్మార్ట్ సిటిగా కర్నూలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా బలమైన పునాదులు వేసేలా అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. జమ్మిచెట్టు, సంకల్‌బాగ్, ఓల్డ్ పంప్‌హౌజ్‌ల వద్ద ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యలు చేపట్టాలని సూచించారు. మరో ఎస్టీపీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 5 మైదానాల్లో క్రీడా సౌకర్యాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. స్మార్ట్ సిటీలో భాగంగా 5 పార్కులను అభివృద్ధి చేయడం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, ఓఆర్ఆర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. అక్కడ నగరపాలక సంస్థకు చెందిన 135 ఎకరాల భూమిని సర్వే చేసి, రక్షణ వలయం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ స్థలాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. మాధవి నగర్ సమీపంలో తాగునీటి నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి, మామిదాలపాడులో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడీ విజయలక్ష్మి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ గిరిరాజ్, నరేష్, గంగాధర్, క్రిష్ణలత, ఏఈలు ప్రవీణ్ కుమార్, వైష్ణవి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్ మంజూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై రాజకీయ కుట్ర

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : దళితులకు రాజ్యాధికారం దక్కకుండా చేసేందుకు ఎస్సీ వర్గీకరణ ముసుగులో దేశవ్యాప్తంగా రాజకీయ కుట్ర జరుగుతోందని రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ విమర్శించారు. శనివారం కర్నూలు కలెక్టరేట్ ప్రాంగణంలోని రెవెన్యూ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవించి ఉన్నంతకాలం ఎస్సీ వర్గీకరణపై ఒక్కరు మాట్లాడలేదన్నారు. ఆయన మరణాంతరం పలు రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధి పొందేందుకు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని వాడుకుంటున్నాయని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ ముసుగులో దేశవ్యాప్తంగా దళితుల ఐక్యతపై దాడి జరుగుతొందన్నారు.అందులో బీజేపీ, ప్రధాని మోడీ, ఎన్డీఏలో ప్రధాన భాగస్వామి చంద్రబాబు నాయుడు పాత్ర ఉందని విమర్శించారు. మొదట పంజాబ్‌లో 1975 లో కాంగ్రెస్ బీజం వేస్తే, మోడీ దేశవ్యాప్తం చేస్తున్నారన్న విషయాన్ని మాలలు గుర్తించాలన్నారు. ఎస్సీలకు పడేసే ఎంగిలి మెతుకుల్లోనే వర్గీకరణ ఎందుకు దేశ సంపద, భూములు, ప్రధాని, ముఖ్యమంత్రి, క్యాబినెట్ మంత్రి పదవులు, సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిలు నియామకాల్లోను, ఇండస్ట్రీస్లోను ఎందుకు పాటించడం లేదని ఆయన ప్రశ్నించారు.ఇకనైనా మాలలంతా ఉనికి చాటేందుకు రోడ్లపైకి వచ్చి, శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల బాలముని, మునమ్మ, ధనుష్, గోవర్ధన్, అంజలి పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఉమ్మీద్‌పై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాలలో వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఉమ్మీద్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మొహమ్మద్ అలీ పాల్గొన్నారు. కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల పరిధిలోని మసీదులు, దర్గాలు, ఆశూరానాలు, ఇతర వక్ఫ్ సంస్థల వివరాలను ఉమ్మీద్ పోర్టల్‌లో ఎంటర్ చేయడం ద్వారా పారదర్శకతను తీసుకు రావడమే లక్ష్యంగా ఉమ్మీద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సిఇఓ మొహమ్మద్ అలీ మాట్లాడుతూ ఉమ్మీద్ పోర్టల్ లో వివరాలను ఎంటర్ చేసే విధానం, దాని ప్రయోజనాలపై ముతవల్లీలకు సూచనలు చేశారు. సంస్థల ఆస్తుల వివరాలు, ఆక్రమణల వివరాలు నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులోనూ రికార్డులు సక్రమంగా ఉండేలా పారదర్శకత సాధ్యమవుతుందని, వక్ఫ్ బోర్డు కేవలం 7శాతం ఆదాయం మాత్రమే వక్ఫ్ నిధులుగా సేకరిస్తుందని, మిగిలిన 93 శాతం ఆదాయాన్ని వక్ఫ్ డీడ్ల ప్రకారం పేదల సంక్షేమం, విద్య కోసం వినియోగించాలన్నారు. కానీ అనేక సంస్థలు ఈ నిబంధనను పాటించడం లేదనన్నారు. మైనారిటీ, సంక్షేమశాఖా మంత్రి ఎన్ఎండీ ఫరూక్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఈ నిధులను పేదల సంక్షేమం, విద్యాభివృద్ధి, వక్ఫ్ ఆస్తుల రక్షణకు వినియోగించేలా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది ముతవల్లీలు, నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సయ్యద్ సబీహా పర్వీన్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎక్కువ సంఖ్యలో వక్ఫ్ సంస్థలున్నాయని, జిల్లా యంత్రాంగం, వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యాలయ సహకారంతో వక్ఫ్ ఆస్తులను ఆక్రమణల నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్ షేక్ నసీర్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్లు షేక్ ఇమ్రాన్, సయ్యద్ సోహైల్, ముక్తార్, మురాద్ అన్సారీ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఖుద్దూస్ బాష తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముతవల్లీలు ఈ అవగాహన కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ వక్ఫ్ బోర్డు సీఈఓ మొహమ్మద్ అలీ, మైనారిటీ సంక్షేమశాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్, చైర్మన్ అబ్దుల్ అజీజ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రతి విద్యార్థి టంగుటూరి గురించి తెలుసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ప్రతి విద్యార్థి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చరిత్ర తెలుసుకోవడం ద్వారా సమాజంలో ధైర్యంగా బతకడం అలవాటవుతుందని వైస్ ప్రిన్సిపల్ ఆంధ్ర లయోలా కాలేజ్ విజయవాడ, ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ డాక్టర్ ముప్పవ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం క్లస్టర్ యూనివర్సిటీ ప్రభుత్వ కేవీఆర్ డిగ్రీ కళాశాల, సాహితీ సదస్సు ఆధ్వర్యంలో టంగుటూరు ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి హాజరైన డాక్టర్ ముప్పవ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ టంగుటూరు ప్రకాశం పంతులు రాజకీయ జీవితం రాజమండ్రి మున్సిపల్ కౌన్సిలర్‌గా ప్రారంభమైందన్నారు. టంగుటూరు ప్రకాశం పంతులు సీఎంగా ప్రమాణ స్వీకారం కర్నూలు జిల్లాలోనే చేయడం ఎంతో గర్వకారణం అన్నారు. కేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ టంగుటూరు ప్రకాశం పంతులు చాలా పేదరికంలో పుట్టాడని కనీసం స్కూల్ ఫీజులు కూడా కట్టలేని పరిస్థితిలో ఉండే కుటుంబంలో పుట్టాడని గుర్తు చేశారు. గంగాధర్ రెడ్డి, మనోహర్, కేవీఆర్ కళాశాల పూర్వ విద్యార్థిని సుబ్బలక్ష్మి, తెలుగు అధ్యాపకులు డి.పార్వతి, చరిత్ర అధ్యాపకులు తదితరులు టంగుటూరు ప్రకాశం పంతులు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహబూబ్ బాష, ఫామీద, ఎ.జయలక్ష్మి, జి.రాధా రమణి, సవిత, సునీత, నూర్ బాష, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు, పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర - వెలుగోడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం శనివారం వెలుగోడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జైపాల్ అధ్యక్షతన గ్రామంలో చేపట్టారు. ప్రజలందరికీ పరిసరాల పరిశుభ్రతపై, సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమనకు మండల ప్రత్యేక అధికారి హీరా నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసులు గౌడ్, ఉప మండల అభివృద్ధి అధికారి మురారి, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీవీరభద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: భద్రపద మాసం మొదటి మంగళవారం ఈనెల 26న శ్రీ పేట వీరభద్రేశ్వర స్వామి ఉద్భవ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఏడాది మాదిరిగానే అల్కురిమఠం మహర్షి సిద్ధ లింగయ్య స్వామి స్వచ్ఛంద సేవా సంస్థ, డివిజన్ జంగమ అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు అల్కురిమఠం మహర్షి గిరిజవిజయకుమార్ స్వామి శనివారం మీడియాకు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి రుద్రాభిషేకం, అనంతరం స్వామివారికి పల్లకి సేవ, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. శ్రీ పేట వీరభద్రేశ్వర స్వామి భక్తాదులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, కాయ కర్పూరం సమర్పించి స్వామివారి కృపకు పాత్రులు కాగలన్నారు.

కార్యకర్త మృతికి నివాళులర్పించిను బీసీ

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని యనకండ్ల గ్రామంలో టిడిపి కార్యకర్త రమణయ్య గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి యనకండ్ల గ్రామం చేరుకొని మృతికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ మదన్ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాణాలే..

విశాలాంధ్ర - రుద్రవరం : మద్యం సేవించి వాహనాలు నడిపితే అలాంటి వారికి జరిమానాలు తప్పవని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. శనివారం మండలంలోని నరసాపురం నాలుగు రోడ్ల కూడలిలో గ్రామస్తులకు ఆయన అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను పాటించాలన్నారు. వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలనుకు చెందిన ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. వాహనాలను మైనర్ పిల్లలకు ఇవ్వకూడదన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపిన, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన చట్టపరమైన చర్యలు తీసుకుని జరిమానాలను విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు నియమాలను పాటించాలని సూచించారు.

వేగంగా కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: నంద్యాల మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పనులను పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ లు వేగవంతంగా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛభారత్ - స్వచ్ఛంధ్ర" అనే నినాదంతో ప్రతి మాసం మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. దీంతో నంద్యాల మండలంలోని పోలూరు, బిల్లాలాపురం, మిట్నాల, పుసులూరు గ్రామాలతో పాటు అన్ని గ్రామాల్లో జిల్లా అధికారులు ఆదేశాల మేరకు పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో సుగుణ శ్రీ పంచాయతీ కార్యదర్శులను సర్పంచులను మందలించడంతో శనివారమే కాకుండా ప్రతిదినము గ్రామాల్లో పారిశుద్ధ్యంతోపాటు త్రాగునీరు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అలాగే ప్రజలకు ఏమైనా చిన్నపాటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని అంటున్నారు.

విశాలాంధ్ర -ఎమ్మిగనూరు రూరల్ : పరిశుభ్రమైన పచ్చదనం, ఆరోగ్యవంతమైన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌గా ప్రోత్సహించడం కోసం ఆగస్టు నెల నాలుగవ శనివారంను స్వచ్ఛ ఆంధ్ర దినముగా నిర్ణయించ

వర్షాకాలంలో పరిశుభ్రతే అవసరం : మునిసిపల్ కమిషనర్

బడిన సందర్భంగా ఎమ్మిగనూరు పురపాలక సంఘ పరిధిలో శనివారం ఉదయం స్థానిక మున్సిపల్ ఆఫీస్ నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో పరిశుభ్రత ముఖ్యమని ప్రతినెల జరిగేటువంటి స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర, ఆగస్టు నెలలో వర్షాకాలంలో పరిశుభ్రత గురించి వారు తెలిపారు. ప్రతి ఒక్కరు పట్టణంలో కానీ పల్లెల్లో కానీ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, కాచి వడగట్టిన నీటిని తాగాలని, చుట్టు పరిసరాలలో వర్షపు నీరు నిలవకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలని తెలుపుతూ పరిశుభ్రత పాటించడం వల్ల అనేక వ్యాధులను దూరంగా ఉంచవచ్చన్నారు. డీఈ రాజునాయక్, మదన్ కుమార్ శరత్ కుమార్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, వార్డు సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బేయర్ కామాలస్‌తో పురుగుల నుంచి పంటలకు రక్షణ

విశాలాంధ్ర - కర్నూలు : వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ రంగాలలో అత్యున్నత సామర్థ్యాలు కలిగిన అంతర్జాతీయ సంస్థ బేయర్ భారతీయ ఉద్యానవన రైతుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన వినూత్నమైన క్రిమిసంహారక మందు కామలస్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా బేయర్ యొక్క క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు మాట్లాడుతూ ఆకు, కాయ తొలిచే మరియు రసం పీల్చే కీటకాలను సమర్థవంతంగా నిర్వహించటంలో కామలస్ తోడ్పడుతుందన్నారు. ఇది ఉద్యానవన పంటల సాగులో అవసరమైన తోడ్పాటును అందిస్తుందని, భారతదేశంలోని కీలకమైన రాష్ట్రాలలోని ఖరీదైన కూరగాయల మార్కెట్లను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన కామలస్ ఆగస్టు 2025 నుండి పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటకలలో అందుబాటులో ఉంటుందన్నారు. భారతీయ కూరగాయల రైతులు, ముఖ్యంగా చిన్నకారు రైతులు , ఆకు/ కాయ తొలిచే మరియు రసం పీల్చే కీటకాల ముట్టడి నుండి అధిక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారని, దీనికి తరచుగా పంటపై స్ప్రే చేయాల్సిన అవసరం ఉంటుంది. ఇది, ఇప్పటికే ఉన్న ఉత్పత్తుల తగ్గుతున్న ప్రభావంతో కలిపి, ప్రత్యేక అవసరాల అంతరానికి దారితీస్తుందన్నారు. బేయర్ కామలస్ ఈ అంతరాన్ని ఒక వినూత్న ద్వంద్వ తరహా చర్యతో పరిష్కరిస్తుంది, ఇది కీటకాలు త్వరగా తినకుండా ఆపుతుందన్నారు. మొక్కను లోపల నుండి, వేర్లు మరియు ఆకుల ద్వారా రక్షిస్తుంది. ఇది దీర్ఘకాలిక రక్షణను అందిస్తుంది, పదే పదే స్ప్రేల అవసరాన్ని తగ్గిస్తుంది రైతులకు సమయం, ఇతర ఖర్చులు, శ్రమను ఆదా చేస్తుంది. కూరగాయల పెంపకందారులు, ముఖ్యంగా టమోటా, వంకాయ, మిరపకాయ, క్యాబేజీ, బెండకాయ పంటలను పండించే వారు, పంట ప్రారంభ దశలలో ఉపయోగించినప్పుడు కామలస్‌ను శక్తివంతమైన పరిష్కారంగా కనుగొంటున్నారన్నారు. భారతదేశ పోషక భద్రతా అవసరాలను తీర్చడంలో కూరగాయల పంటలు అత్యంత కీలకంగా ఉన్నాయని, ప్రపంచ ఎగుమతి ఆర్థిక వ్యవస్థలో దేశ స్థానాన్ని బలోపేతం చేయడానికి అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. కూరగాయల వినియోగం పెరుగుతున్న కొద్దీ, పంట ఉత్పాదకత, నాణ్యతను నిర్ధారించడం మరింత కీలకం అవుతుందన్నారు. కామలస్‌తో, టాము తదుపరి తరం పురుగుమందును తీసుకువచ్చాము, ఇది కీటకాల నిర్వహణను బలోపేతం చేయడమే కాకుండా భారతదేశం, ప్రపంచానికి స్థిరంగా, అధిక నాణ్యత గల కూరగాయల వాల్యూ చైన్ నిర్మించడంలో కూడా దోహదపడుతుందన్నారు.

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాదికారి కార్యాలయం కర్నూలు నందు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ సందందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.శాంతికళ

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విజయవంతం

మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛత దివస్ ఈ నెల వర్షాకాలం లో కలిగే అనారోగ్య సమస్యలు తగు జాగ్రత్తలు అనే అంశాలపై ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ అండ్ వేల్నేస్స్ సెంటర్స్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్న దోమ పెద్ద ప్రమాదం, వేపాకు పొగ దోమలకు సెగ, డ్రై డే, డ్రై డే, దోమ పుట్ట రాదు దోమ కుట్ట రాదు, ఆరోగ్యమే - మహాభాగ్యం, నెట్టు కట్టు - దోమ ఫట్టు, చేతుల శుభ్రత ఆరోగ్య భద్రత అను నినాదాలతో వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తదుపరి ప్రోగ్రాం అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా వ్యాదినిరోధక టీకాల అధికారి డాక్టర్ వై. నాగప్రసాద్ బాబు, డీపీఓ డాక్టర్ సంధ్యారెడ్డి, డెమో శ్రీనివాసులు శెట్టి, ఎస్ఓ హేమ సుందరం, డీపీహెచ్ఎన్ఓ శారదామని, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ హెచ్ఈఓ పద్మావతి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వముతోనే పేదల సొంతింటి కలకు సాకారం

విశాలాంధ్ర - హొళగుంద: పేదల పక్షపాతి, విపక్షాల విషప్రచారానికి సంక్షేమంతో సమాధానం చెప్పే కూటమి ప్రభుత్వ రథ సారథి ముఖ్య మంత్రినారా చంద్రబాబు నాయుడు విప్లవాత్మక పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పేదవాడి సొంతింటి కల సాకారానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చేపట్టిన అర్హులైన పేదలందరికీ ఉచితంగా మూడు సెంట్లు ఇంటి స్థలాల పంపిణీ పథకం కొరకు హొళగుంద మండల ప్రజలు తమ పంచాయతీల్లోని ఆయా సచివాలయ కేంద్రాల్లో తప్పక దరఖాస్తు చేసుకోవాలని తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి అన్నారు. మండల ప్రజలు ఉచిత ఇంటి స్థలాలకై దరఖాస్తు చేసుకోవడానికి భార్యాభర్తల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మహిళల పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల నకళ్ళను దరఖాస్తు వెంట జతపరచి సమీపంలోనిసచివాలయ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొని ఐడి నెంబర్ పొందాలన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మన నవ్యాంధ్రప్రదేశ్ లో సంక్షేమ శఖం నడుస్తుందని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నెల రోజులలోపు అసంపూర్ణంగా ఉన్న దాదాపు మూడు లక్షల ఇంటి నిర్మాణాలను త్వరితతిన పూర్తి చేసి సత్వర గృహప్రవేశాలు కూడా నిర్వహించడమే కాక రాబోయే 2026 మార్చి నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 10 లక్షల ఇళ్ల నిర్మాణానికై ఓ మహత్తర విప్లవానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్టవంతమైన ప్రణాళికను సిద్ధం చేసిందన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీకృష్ణుని గ్రామోత్సవం



విశాలాంధ్ర- కొలిమిగుండ్ల: మండలంలోని బందార్లపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంతం ప్రబోధా నంద సేవా సమితి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని గ్రామోత్సవం శనివారం అంగరంగ వైభవంగా భక్తులు నిర్వహించారు. బనగాన పల్లి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు చేసి గ్రామోత్సవం లో పాల్గొన్నారు. ఈనెల 16వ తేదీన ప్రబోధానంద స్వామి ఆశీస్సులతో త్రైత సిద్ధాంతం అద్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా గ్రామంలోని మందిరం నందు శ్రీకృష్ణుని ప్రతిమను ప్రతిష్టించి 8 రోజులు పాటు భక్తులు ప్రజలు ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామోత్సవంలో గ్రామ సర్పంచ్ శివరామిరెడ్డి, నాగమల్లేశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, బాబు మహిళలు పాల్గొన్నారు.

ఎల్కేఆర్ గ్లోబల్ స్కూల్ నందు అనిమల్ డే

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం పద్మావతినగర్ లోని ఎల్కేఆర్ గ్లోబల్ స్కూల్ నందు అనిమల్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ జంతువులు మనకు పకృతి ప్రసాదించిన బహుమతి అని, మన జీవితంలో అవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. పకృతిని సమతుల్యంగా ఉంచడంలో, మన గృహాన్ని అందంగా, ఆసక్తికరంగా మార్చడంలో సహాయపడతాయన్నారు. జంతువుల పట్ల క్రూరత్వాన్ని నివారించడం, అంతరించిపోతున్న జంతు జాతులను రక్షించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీకాంత్, ఏఓ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్వచ్ఛత యజ్ఞంతో ఆరోగ్యమైన సమాజానికి పునాది

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగర ప్రజలు స్వచ్ఛతను యజ్ఞంగా భావిస్తేనే ఆరోగ్యమైన సమాజానికి బలమైన పునాదులు పడతాయని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. శనివారం డాక్టర్స్ కాలనీ పార్కులో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు వ్యక్తిగత పరిశుభ్రతకు ఎంత ప్రాధాన్యం ఇస్తారో, పరిసరాల పరిశుభ్రతకు అంతే ప్రాధాన్యం ఇచ్చినప్పుడే ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. స్వచ్ఛతలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని, నగరాన్ని ఆదర్శంగా నిలిపేందుకు పౌరులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడో శనివారం ఒక్కో అంశంపై స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ శేషసాయి, ఎంఈ మనోహర్, హార్టికల్చర్ ఏడీ విజయలక్ష్మి, డీఈఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర - నందవరం: వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐలు కోరారు. శనివారం కనకవీడు గ్రామంలో సబ్ డివిజనల్ పోలీసులకు చెందిన ఐదుగురు సీఐలు, 50 మంది పోలీసులతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేశారు. అనంతరం మీటింగ్ ఏర్పాటు చేసి గొడవలకు దూరంగా ఉంటూ ప్రశాంత వాతావరణములో జీవించాలని, వినాయక చవితి సందర్భముగా ఎటువంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతముగా జరుపు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు రూరల్ సీఐ మధుసూదన్ రావు, కోసిగి సీఐ మంజునాథ్, ఎమ్మిగనూరు టౌన్ సీఐ శ్రీనివాసులు, గొనేగండ్ల సీఐ విజయభాస్కర్, మంత్రాలయం సీఐ రామాంజినేయులు, నందవరం ఎస్ఐ కేశవ, ఎమ్మిగనూరు రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు, ఎమ్మిగనూరు టౌన్ ఎస్ఐ మధుసూదన్, పెద్దకడబురు ఎస్ఐ నిరంజన్ రెడ్డి, మంత్రాలయం ఎస్ఐ శివంజల్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర సూర్యుడుకు విప్లవ జోహార్లు

విశాలాంధ్ర - కోడుమూరు : ప్రజా ఉద్యమాల రథసారథి, నిరంతరం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన విప్లవ వీరుడు, స్వార్థం ఎరుగని కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి ఎర్ర సూర్యుడు కామ్రేడ్ సురవరం సుధాకర రెడ్డి విప్లవ జోహార్లు అంటూ కోడుమూరు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కృష్ణ ఘనంగా నివాళులర్పించారు. శనివారం విప్లవ వీరుడు సుధాకరరెడ్డి మృతి పట్ల విచారణ వ్యక్తం చేస్తూ కృష్ణ మాట్లాడుతూ 1942లో జన్మించిన కామ్రేడ్ సురవరం సుధాకరరెడ్డి నిరంతరం కార్మిక ప్రజా శ్రేయస్సు కోసం,అణగారిన వర్గాలకు అండగా నిలిచి,పోరాటాలే జీవితంగా భావించి,సంపూర్ణ జీవితాన్ని పార్టీకే అంకితం చేశారని గుర్తు చేశారు.ఆయన 1998 నుండి 2004 వరకు ఎంపీగా గెలిచి,2012 నుండి 2019 వరకు సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన సిపిఐ, వామపక్ష ఉద్యమాల పట్ల తన వినయం, నిబద్ధతకు మారు పేరుగా అందరి గుండెల్లో గుర్తుండి పోయారన్నారు. కామ్రేడ్ సుధాకరరెడ్డి మరణించడంతో మాకు చాలా దుఃఖంగా ఉందని, ఆయన మరణం వృధా కాదని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

చట్టాన్ని అందరూ గౌరవించాలి

విశాలాంధ్ర -హొళగుంద: మండల ప్రజలందరూ చట్టాన్ని గౌరవించాలని పత్తికొండ డీఎస్పీ బి.వెంకట్రామయ్య అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో శనివారంఎస్సై దిలీప్ కుమార్ అధ్యక్షతనలో గణేష్ పండుగ సందర్భంగా శాంతి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా డీఎస్పీ మాట్లాడుతూ ఇరువర్గాల ప్రజలు స్నేహమయ వాతావరణంలో అందరూ కలిసి మెలిసి ఇరువర్గాల వారుపండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ పండుగ సందర్భంగ గణేష్ మిత్రమండలి వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని నిబంధనలు పాటించాలని పోలీస్ అనుమతి తీసుకొని గణేష్ విగ్రహాలను ఆయమంటపాల్లో కూర్చోబెట్టాలని క్యూఆర్ కోడ్ తప్పని సరిగా ఉండాలనిఅన్నారు. చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘిస్తే అలాంటి వారిని పోలీస్ శాఖ చూస్తూ ఊరుకొనేప్రసక్తి లేదని హెచ్చరించారు. సమావేశంలో సీఐ రవిశంకర్ రెడ్డి, తహసీల్దార్ డి.నిజాముద్దీన్, గ్రామ పెద్దలు డాక్టర్ తిప్పయ్య, చిదానంద, వీరన్న గౌడ, జె.బసవ, వరాల వీరేష్, తిక్క స్వామి, ఉల్లిగన్న, కృష్ణయ్య, గాది లింగ, అబ్దుల్లా, మోయిన్, ఈసా, ఆదం, బాష, వలి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చౌక దుకాణాం తనిఖీ చేసిన తహశీల్దార్

విశాలాంధ్ర-గోనెగండ్ల: మండల పరిధిలోని వేముగోడు గ్రామంలో చౌక ధరల దుకాణాము సంఖ్య 1320017 షాప్‌ను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ సమయంలో చౌక ధరల దుకాణాము నందు సరుకులు నిల్వలు పరిశీలన చేసి దుకాణము పరిధిలో గల 65 ఏళ్ల వయసు పైబడిన కార్డుదారులకు సరుకులను తప్పకుండా వారి ఇంటి దగ్గరనే పంపిణీ చేయవలేనని కార్డుదారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సరుకుల పంపిణీ చేయవలెనని తహశీల్దార్ రాజేశ్వరి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొంది.

రైతులకు యూరియా కొరత లేకుండా చూడండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల నియోజకవర్గ రైతులకు యూరియా కొరతలేకుండా చూసి,రైతులకు అవసరమయ్యే యూరియా తెప్పించాలని మార్క్ ఫెడ్ మేనేజర్ హరినాధ రెడ్డిని జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కోరారు. బొమ్మలసత్రం సమీపంలో ఉన్న మార్క్ ఫెడ్ కార్యాలయంలో మేనేజర్ హరినాధ రెడ్డిని అభిరుచి మధు కలిశారు. సందర్భంగా ఆయనతో యూరియా సమస్యపై చర్చించారు. నంద్యాల నియోజకవర్గంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, రైతులకు అవసరం అయ్యే యూరియా తెప్పించాలన్నారు. ఈ ఏడాది వర్షాలు అధికంగా పడటం వల్ల రైతులు నెలరోజుల ముందు నుంచే పొలాలు దుక్కి దున్నుతున్నారని, రాష్ట్రంలో ఆయా ప్రాంతాల్లో వేస్తున్న పంటల ఆధారంగా ప్రభుత్వం యూరియా పంపిస్తుందని, గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల సరైన సమయంలో యూరియా రాలేదన్నారు. రెండు, మూడు రోజుల్లో రైతులకు అవసరమయ్యే యూరియా అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రధానంగా రైతులు వారికి అవసరం అయినంత మేరకే యూరియా ఉపయోగించాలని కోరారు.

తుపాకీ గుళ్ళకు ఎదిరొడ్డిన దీశాలి

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా 1928 లో మద్రాస్ పట్టణంలో జరిగిన సైమన్ గోబ్యాక్ హర్తాళ్‌లో గుండెను చూపించి కాల్చుకోండి రా అంటూ బ్రిటీష్ సిపాయిల తుపాకీ గుళ్ళకు ఎదిరొడ్డిన దీశాలి టంగుటూరి ప్రకాశం పంతులని కాంగ్రెస్ కర్నూల్ సిటీ అధ్యక్షులు షేక్ జిలాని బాష కొనియాడారు. శనివారం ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పూలమాలలతో నివాళులర్పించారు. ఆంధ్రరాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన సేవలను జిలానీ భాష కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు, సయ్యద్ ఖాద్రి పాషా, అమన్, బజారన్న, బతుకన్న, షేక్ ఖాజా హుస్సేన్, లాజరస్, ప్రతాప్, సత్యరాజు, సుబ్రహ్మణ్యం, షేక్ మాలిక్ బాష, కేశవరెడ్డిలు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని శనివారం తహసీల్దార్ గీతా ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారిణి సుచరిత, ఆర్ఐ జెర్మియా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు స్టాక్ వివరాలు, రైతులకు పంపిణీ చేసిన రికార్డులను పరిశీలించి వ్యవసాయ సహాయకులు జితేంద్రకు పలు సూచనలు చేశారు. అనంతరం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ యూరియా పంపిణీని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. యూరియా రైతులకు మాత్రమే పంపిణీ చేయాలని, రైతులు కాని వారికి ఇవ్వద్దని, ప్రభుత్వ నిబంధనలకు లోబడి యూరియా అందజేయాలని ఆదేశించారు.

ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్ అకౌంట్ ఉండటం ఉపయోగకరం

విశాలాంధ్ర - కర్నూలు: ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్ ఉపాధి కూలీలకు భరోసా అని డ్వామా పీడీ పి.వెంకట రమణయ్య తెలిపారు. శనివారం ఆయన కరెంట్ షాక్ ప్రమాదంలో మృతి చెందిన ఉపాధి కూలి రుద్రవరం మండలం, రుద్రవరం గ్రామానికి చెందిన అన్నలదాసు జనార్ధన్ కుటుంబ సభ్యులకు ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ సంస్థ ద్వారా రూ.2 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పీడీ పి.వెంకట రమణయ్య మాట్లాడుతూ వలస ప్రభావిత ప్రాంతాల్లో ప్రతియేటా ఉపాధి పనులు కల్పిస్తున్నామని అన్నారు. పనులు చేసే సమయంలో అనుకోకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున కూలీలు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కూలీల భద్రత కోసం ప్రభుత్వం కల్పించే భీమాతో పాటు, ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్‌లో అకౌంట్ ఉంటే అదనంగా తక్షణ ప్రమాద భీమా రూ.2 లక్షలు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వేణు, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఐత నవీన్ శెట్టి, కర్నూలు జిల్లా మేనేజర్ బి.వీరా రెడ్డి, కస్టమర్ గ్రీవెన్స్ మేనేజర్ షేక్ మహబూబ్ బాషా,ప్రమోటర్ శివమ్మతో పాటు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.